॥ ఓం ॥ శ్రీ గురుచరణ కమలేభ్యో నమ: ॥ 卐 ॥

స్వస్తి శ్రీమన్నృప శాలివాహన శక 1948

పరాభవ నామ సంవత్సరం

దీపావళి సాధనలు - 2026











హార్దిక శుభాకాంక్షలతో ....

శ్రీ నిఖిల్ చేతనా కేంద్రం, పులిమామిడి, హైదరాబాద్ (తెలంగాణ)

॥ ఓం ॥ శ్రీ గురుచరణ కమలేభ్యో నమ: ॥ 卐 ॥

దీపావళి సాధనలు - 2026

ప్రియమైన సాధక బంధువులకు / సోదరీమణులకు ....

శ్రీ నిఖిల్ చేతనా కేంద్రం, పులిమామిడి, హైదరాబాద్, వారి నుంచి దీపావళీకి విశేషమైన శాబర సాధనలో ఇవ్వబడినవి.
దీపావళీ శుభాకాంక్షలతో పాటు ధనం, ఐశ్వర్యము, సమృద్ధి కొరకు సాధనాత్మక ఆశీర్వాదము.

పరమ పూజనీయులు సద్గురుదేవ స్వామి శ్రీ నిఖిలేశ్వరానంద గారి నిరంతర కృపతో సాధనల పరంపరలో ముందుకు వెళ్తు, సాధకులు అందరు ఈసారి దీపావళీకి లక్ష్మీ ప్రాప్తికి సంబంధించిన విశేష శాబర సాధనలు సంపన్నం చేస్తున్నాము.

హోలీ రాత్రి, శివరాత్రి, శ్రీకృష్ణ జన్మాష్టమి మరియు దీపావళీ రాత్రులను తాంత్రోక్త సిద్ధి రాత్రిగా చెప్పబడినది.

ఈసారి ధన త్రయోదశి నుంచి యమద్వితీయ వరకు ఐదు రోజులు సాధనలు ఇవ్వబడినవి.

సాధకులు అందరూ సాధన సంపన్నం చేసి మరియు అనుభవం పొంది మీరు సాధనలో సఫలత పొందుతూ ముందుకు వెళ్తున్నారు అంటే నా ఈ ప్రయాస సఫలమైనది అని ప్రసన్నత పొందగలను.

దీపావళి హార్దిక శుభాకాంక్షలతో .....

మీ సొంత గురుబంధు

డా. అనిల్ కుమార్ జోషి

॥ ఓం ॥ శ్రీ గురుచరణ కమలేభ్యో నమ: ॥ 卐 ॥

దీపావళి పర్వం యొక్క ఐదు రోజులు

తేదీ.05.11.2026 నుండి తేదీ.09.11.2026 వరకు

1) తేదీ.05.11.2026, i) ఈ రోజు రమా ఏకాదశి యుక్త ద్వాదశి ఉంది. ఆశ్వయుజ కృష్ణ పక్ష ఏకాదశిని రమా ఏకాదశి అంటారు. ఈ రోజున భగవాన్ జగన్నాథుడికి లేదా శ్రీకృష్ణ భగవానుడికి పంచామృతాలతో అభిషేకం చేసి, వెన్నను నైవేద్యంగా సమర్పించాలి. తులసి మంజరి, గరిక, మల్లెపూలతో అష్టోత్తర నామార్చన చేయాలి. దీనివల్ల సౌందర్య ప్రాప్తి మరియు ఐశ్వర్య ప్రాప్తించును.

2) ii) సాయంకాలం - ఇదే రోజు సాయంకాలం దూడతో కూడిన గోవును పూజించాలి. వస్త్రాన్ని సమర్పించాలి. శనగలు, బెల్లం నైవేద్యంగా పెట్టాలి. కామధేను గాయత్రి మంత్రం108 పూలతో అర్చిస్తూ జపం చేయాలి.

కామధేను గాయత్రి - " ఓం సురభ్యై చ విద్మహే గాయత్ర్యై ధీమహీ తన్నో కామధేను ప్రచోదయాత్ "

****

2) తేదీ.06.11.2026, గురు ద్వాదశి, ధన త్రయోదశి - ఆశ్వయుజ కృష్ణ పక్ష ద్వాదశిని గురు ద్వాదశి అంటారు. ఈ రోజున గురు పాదుకలు, గురు మూర్తి లేదా గురు యంత్రాన్ని పంచోపచార పూజ చేయాలి. గురోపనిషత్ పఠించాలి. మహర్షి వేదవ్యాసుల వారు గురూపనిషత్తును ఈ రోజునే రచించారని శాస్త్ర వచనం.

గురు ధ్యానం -

హంసాభ్యాం పరివృత్త పత్రకమలై ర్దివ్యైర్జగత్కారణై:,
విశ్వోత్కీర్ణ మనేకదేహ నిలయై: స్వచ్ఛం దమాత్మేచ్ఛయా ।
తత్త యోగ్య తథా స్వదేశిక తనుం భావైక దీపాంకురం,
ప్రత్యక్షాక్షర విగ్రహం గురు పదం ధ్యాయేద్ ద్విబాహుం గురుమ్॥

మంత్రం -

" ఓం నమ: శ్రీ గురవే దేవాయ పరమ పురుషాయ సర్వ దేవతా, వశీకరాయ సర్వారిష్ట వినాశాయ సర్వ మంత్ర ఛేదనాయ, త్రైలోక్యం వశమానయ ఓం గుం రుం ఓం ఓం ఓం స్వాహా "

ఈ మంత్రాన్ని స్ఫటిక మాలతో 5 మాలలు జపం చేసి, గురు అరతి చేయాలి. గురు కృపా ప్రాప్తి కలుగును మరియు సర్వ దేవీ దేవతలు వశీకరణ అవుతారు.

దక్షిణావర్త శంఖకల్ప ప్రయోగం - ముందుగా పూజ స్థానంలో లక్ష్మీ గణపతి యంత్రము లేదా విగ్రహాన్ని స్థాపనం చేసి, దానికి సంక్షిప్త పూజ చేసి, ఈ విధంగా ప్రార్థన చేయాలి. ఈ ఐదు రోజులు నేను సాధన చేస్తాను, ఓ దేవాది దేవ గణపతి భగవంతుడా నిర్విఘ్నంగా పూర్తి అవ్వాలి అని ప్రార్థన చేయాలి. గురువుగారు నుండి ఆశీర్వాదం పొందుట కొరకు 11 మాలలు గురు మంత్ర జపం చేయాలి.

దాని తర్వాత ఒక పీఠపైన దక్షిణావర్త శంఖాన్ని స్థాపన చేసి ఈ క్రింది ప్రకారంగా ప్రాత: కాలంలో స్నానం చేసి శుద్ధమైన తెల్లవస్త్రం ధరించి, ముందుగానే అగరబత్తి వెలిగించి, నేతి దీపం వెలిగించి, కుంకుమ, అక్షింతలు, వెండి తగరం (స్వీట్ల పైన పెట్టే కాగితం ముక్క) పెట్టి, శంఖం పైన కుంకుమపువ్వు తో **'శ్రీం'** అక్షరం వ్రాసి ఈ క్రింది విధంగా పూజ చేయాలి.

మంత్రం -

" ఓం హ్రీం శ్రీం క్లీం శ్రీధర కరస్థా పయోనిధి జాతాయ శ్రీ దక్షిణావర్త శంఖాయ హ్రీం శ్రీం క్లీం శ్రీకరాయ పూజ్యాయ నమ: "

శంఖం పైన కుంకుమ, బియ్యము, అత్తరు ఈ మంత్రం సమర్పించాలి. తర్వాత వెండి లేదా రాగి పాత్రలో స్థాపన చేయాలి. ఎదురుగా పాలతో చేసిన ఏదైనా ప్రసాదము నైవేద్యంగా సమర్పించి, సుగంధిత తెల్ల పూలు సమర్పించి, కర్పూర హారతి చేయాలి. తర్వాత రెండు చేతులు జోడించి దక్షిణావర్తశంఖ ధ్యానం చేయాలి.

ధ్యానం -

" ఓం హ్రీం శ్రీం క్లీం బ్లూం శ్రీ దక్షిణా వర్తశంఖాయ భగవతే విశ్వ రూపాయ సర్వ యోగీశ్వరాయ త్రైలోక్య నాథయ సర్వ కామప్రదాయ సర్వ ఋద్ధి సమృద్ధి వాంఛితార్థ సిద్ధిదాయ నమ: ఓం సర్వాభరణా భూషితాయ ప్రశస్యాం గోపాంగ సంయుతాయ కల్పవృక్షాద: స్థితాయ కామధేను చింతామణి నవ నిధి రూపాయ చతుర్థశ రత్న పరివృత్తాయ మహాసిద్ధి సహితాయ లక్ష్మీ దేవతా యుతాయ కృష్ణా దేవతాకర లలితాయ శ్రీ శంఖ మహా నిధయే నమ: "

తర్వాత హాకీక్ లేదా స్ఫటిక మాలతో ఐదు మాలలు ఈ క్రింది మంత్రం జపం చేయాలి.

మూల మంత్రం -

“ ఓం హ్రీం శ్రీం క్లీం బ్లూం దక్షిణాముఖాయ

శంఖానిధయే సముద్ర ప్రభావయ నమ: ”

ఈ శంఖాన్ని దీపావళి వరకు పూజాస్థానంలో ఉంచాలి. తర్వాత ఎర్ర బట్టలు చుట్టి బీరువాలో పెట్టిన ఎడల జీవితాంతం వ్యాపారంలో ఉన్నతి లభిస్తుంది మరియు ఎటువంటి కొరత ఉండదు.

సాయంకాలం ధనత్రయోదశి కావడం వలన దక్షిణావర్త శంఖ పూజ, కుబేర పూజ, బంగారు నాణాల పూజ చేయాలి.

ధనదా యక్షిణి సాధన - సాధకుడు ధనత్రయోదశి రోజున పసుపు రంగు వస్త్రాలు ధరించి, రాగి పత్రం (తామ్రపత్రం) పైన ఈ కింద ఇచ్చిన పంచదశీ యంత్రాన్ని లిఖించాలి. ఒక పాత్రలో ఆ యంత్రాన్ని ఉంచి, చుట్టూ 33 నూనె దీపాలు వెలిగించి, పసుపు అక్షింతలతో ఈ కింది మంత్రంతో 108 సార్లు యంత్రం పైన సమర్పించాలి.

మంత్రం -

“ ఓం మహాలక్ష్మీ ఆగచ్ఛ ఆగచ్ఛ ధనప్రదాయ నమ: ”

౮	∩	౬
3	೫	౭
೪	౯	೨

ఈ క్రింది మంత్రాన్ని తామర పూసల మాలతో (కమలబీజ మాల) విశేషమైన ధనదా యక్షుని మంత్రము 30 మాలలు జపం చేయాలి:ధనదా స్తోత్రాన్ని 11 సార్లు పఠించాలి.

మంత్రం -

“ ఓం ఐం ఐం శ్రీం శ్రీం లక్ష్మీ ఆగచ్ఛ ఆగచ్ఛ హ్రీం హ్రీం నమ: ”

దీపావళి పండుగ అయిపోయిన తర్వాత ఈ రాగి యంత్రాన్ని ఒక సంవత్సరం వరకు ఒక కొత్త పర్సులోపెట్టుకున్న ఎడల డబ్బు కొరత ఉండదు. అలాగే నక్క కొమ్మును ఒక డబ్బాలో పెట్టి సింధూరంతో పూజించాలి. ఆ సామాగ్రి అంతా ఒక పీఠ పైన పెట్టి దీపావళి లక్ష్మీ పూజ వరకు అలాగే ఉంచాలి.

తేదీ.07.11.2026 - ముందు రోజు పీట మీద స్థాపించిన సాధన సామాగ్రికి పూజ చేయాలి, 16 దీపాలు అదే సాధన సామాగ్రి ముందు వెలిగించాలి. వీలైతే **పద్మావతీ స్తోత్రాన్ని మరియు శ్రీసూక్తం** 16 సార్లు పఠించాలి. సాధ్యమైతే కమల బీజాలతో 1000 సార్లు **" శ్రీం స్వాహా "** తో హవనం చేయాలి. పద్మావతి స్తోత్రాన్ని మరియు శ్రీ సూక్తాన్ని 16 సార్లు పాఠం చేసి, వీలైతే కమలగట్ట (తామర గింజల) తో 1000 సార్లు **" శ్రీం స్వాహా "** అని హవనం చేయాలి.

****

తేదీ.08.11.2026, నరక చతుర్దశి, అమావాస్య, దీపావళి ఉత్సవం, లక్ష్మీ-కుబేర పూజనం - ప్రాత కాలంలో అభ్యంగ స్నానం, యమ తర్పణం చేయాలి.

ప్రాత కాలంలో సూర్యోదయానికి ముందే అభ్యంగ స్నానం చేయాలి. ప్రాత కాలంలో స్నానం చేసేటప్పుడు తల చుట్టూ బియ్యం మరియు నువ్వులను స్నానం ఈ క్రింది మంత్రంతో తల చుట్టూ తిప్పి దక్షిణం వైపు వేయాలి. దీనివల్ల నరక భయం పోతుంది.

మంత్రం - **" సీతా లోప సహాయుక్త సకణ్టక దలాన్వితా**
హర పాపమపామార్గ: భ్రామ్యమాణ: పున: పున: "

తర్వాత మధ్యాహ్నం 11:00 AM నుండి 12:00 PM మధ్యలో యమ తర్పణం చేయాలి. తండ్రి ఉన్నవారు అక్షింతలతో కూడిన నీటితో, తండ్రి లేనివారు నువ్వులతో కూడిన నీటితో ఈ క్రింది మంత్రాలతో ధర్మరాజు 14 నామాలతో తర్పణం చేయాలి.

1) యమం తర్పయామి, 2) ధర్మరాజం తర్పయామి, 3) మృత్యుం తర్పయామి, 4) అంతకం తర్పయామి, 5) వైవస్వతం తర్పయామి, 6) కాలం తర్పయామి, 7) సర్వభూత క్షయకరం తర్పయామి, 8) ఔదుంబరం తర్పయామి, 9) దధ్నం తర్పయామి, 10) నీలం తర్పయామి, 11) పరమేష్ఠినం తర్పయామి, 12) వృకోదరం తర్పయామి, 13) చిత్రం తర్పయామి, 14) చిత్రగుప్తం తర్పయామి.

యమ తర్పణం తర్వాత దక్షిణ దిశ వైపు ముఖం పెట్టి ఈ క్రింది శ్లోకాన్ని 10 సార్లు ఉచ్చరించాలి.

శ్లోకం -" యమో నిహంతా పితృ ధర్మరాజో వైవస్వతో దండధరశ్చ కాల:,
భూతాధిపో దత్త కృతానుసారీ కృతాంత ఏతద్దశభిర్జపంతి "

సాయంకాలం - లక్ష్మీ పూజ ముహూర్తం -

05:50 PM నుండి 10:50 PM వరకు.

ముహూర్తం ప్రకారం లక్ష్మీ పూజ చేసుకోవాలి.

లక్ష్మీ కుబేర పూజ వివరాలు విడిగా ఇవ్వబడ్డాయి.

తేదీ 08.11.2026, ఆదిలక్ష్మి సాధన - ఈ రోజు రాత్రి 12 గంటలకు ఈ క్రింది ధ్యానం చెప్పి ఈ క్రింది మంత్రాన్ని 1000 సార్లు జపం చేయాలి. ఇంట్లో లక్ష్మీ దేవి స్థిరవాసం ఏర్పడుతుంది.

ధ్యానం - మరకతాంగీ మహాలక్ష్మీం సర్వ దేవాది పూజితాం,
పద్మ హస్తాం త్రినయనాం దేవీం కామేశ్వరీం భజే ॥

మంత్రం -

" ఓం శ్రీం హ్రీం ఐం క్లీం సౌ: ఆదిలక్ష్మీ శ్రీ కామేశ్వర్యై నమ: "

ఈ మంత్రము చేసేటప్పుడు కొత్త పట్టుచీర మరియు పట్టు ధోవతి కట్టుకుని పై సాధన చేయాలి. కమల బీజ పేలాలు అనగా మఖాణా నైవేద్యం పెట్టి స్వీకరించాలి. దాంతోపాటు బాదం పాలు కూడా తాగాలి.

****

ది.09.11.2026, ఆకస్మిక ధన ప్రాప్తి సాధన - ఈ రోజు సోమవతీ అమావాస్య పాదరస శివలింగం మరియు పాదరస లక్ష్మీని కూడా ఈ రోజు రాత్రి పూజించి, ఈ కింది మంత్రాన్ని 1000 సార్లు జపం స్ఫటిక మాల లేదా వైజయంతీ మాలతో చేయాలి. సంవత్సరంలో ఎప్పుడైనా ఆకస్మిక ధన ప్రాప్తి కలుగును.

మంత్రం -

" ఓం శ్రీం హ్రీం క్లీం త్రిభువన పాలిన్యై మహాలక్ష్మీ అస్మాకం దారిద్ర్యం

నాశయ నాశయ ప్రచురం ధనం మే దేహి దేహి క్లీం హ్రీం శ్రీం ఓం "

వీలైతే పంచమేవా అనగా ఐదు రకాల డ్రై ఫ్రూట్స్, చక్కెర, ఆవు నెయ్యి, చందనం, అగరు, జటామాంసి మరియు వట్టివేళ్లు కలిపి 108 సార్లు మంత్ర జపం చేస్తూ హవనం చేయాలి. సాధకుడు ఈ సాధనలో కొత్త పట్టు వస్త్రం ధరించాలి. ఆకస్మిక ధన ప్రాప్తి కలుగుతుంది.

తేది.10.11.2026 - బలి ప్రతిపదా, వ్యాపారం ముహూర్తం, గోవర్ధన్ పూజ - ఈ రోజు ఉదయం 02:10 AM నుంచి 05:10 AM వరకు ఖాతా పూజ.

వ్యాపారం ఆరంభ ముహూర్తం -

ప్రాత: 06:35 AM నుండి 07:25 AM వరకు.
పగలు 11:00 AM నుండి 02:00 PM గంటల వరకు.

గోవర్ధన పూజ - ఆవు-దూడ మరియు ఎద్దులను భక్తితో పూజించాలి. ఇంట్లో వండిన భోజనంలో కొంత భాగం ఆవుకు పెట్టాలి. ఆ తర్వాత గోవర్ధన పూజ (అన్నకూట పూజ) చేయాలి.

దీని కోసం గోవర్ధన పర్వతం దగ్గర లేని వారు, ఆవు పేడతో లేదా వండిన అన్నంతో గోవర్ధన పర్వతాన్ని తయారు చేసుకోవాలి. అన్నంతో చేసిన గోవర్ధనాన్నే అన్నకూటం అంటారు. దానికి వరుసగా పాద్యం, అర్ఘ్యం, గంధం, పుష్పం, ధూపం, దీపం, నైవేద్యం, ఆచమనం, తాంబూలం, దక్షిణలను ఈ క్రింది మంత్రంతో సమర్పించాలి.

మంత్రం -

" ఓం హ్రీం హ్రీం గోవర్ధనాయ భద్రాయ ఐం ఐం ఓం నమ: "

****

6) తేదీ.11.11.2026, యమ ద్వితీయ, భాయ్ దూజ్ -

ఈ రోజున పద్నాలుగు సార్లు అర్ఘ్య దానం చేసి మరియు యమ పూజ చేయాలి.

ఈ రోజు ఉదయాన్నే చంద్ర దర్శనం చేసుకోవాలి. వీలైతే యమునా స్నానం చేయాలి, లేకపోతే ఇంట్లోనే నూనె రాసుకుని స్నానం చేయాలి. మధ్యాహ్నం కాలంలో సొంత చెల్లెలు / అక్క ఇంటికి వెళ్లి వస్త్రం, డబ్బు ఇచ్చి చెల్లెలిని సత్కరించాలి మరియు అక్కడే భోజనం చేయాలి.

అందుకే ఇలా నమ్ముతారు- ఈ రోజున ముత్తైదువులైన సోదరీమణులకు వస్త్రం, దక్షిణలతో సంతోషపెట్టి ఎడల ఒక సంవత్సరం వరకు కలహం, అపకీర్తి, శత్రుభయం లాంటివి ఎదుర్కొనే అవసరం ఉండదు. ధనం, కీర్తి, ఆయువు, బలం వృద్ధి చెందుతాయి.

సాయంకాలం ఇంట్లో దీపం వెలిగించి దీపదానం చేయాలి.

దీపావళి లఘు ప్రయోగాలు

(ధన ప్రాప్తి సాధన)

సాధన - 1

మంత్రం - **" ఓం శ్రీం శ్రియై స్వాహా "**

దీపావళి నుండి కార్తీక పౌర్ణమి వరకు ప్రతిరోజూ ఈ క్రింద యంత్రం ముందు స్ఫటిక మాలతో 1008 సార్లు జపం చేస్తే యంత్రం సిద్ధి అవుతుంది. ఈ యంత్రం ఎక్కడ ఉంటే అక్కడ ధనం వస్తుంది.

****

సాధన - 2.

దీపావళి తర్వాత 11 రోజుల వరకు ఈ క్రింద ఇచ్చిన యంత్రం ముందు పసుపు స్ఫటిక మాలతో ప్రతిరోజూ ఈ క్రింది మంత్రాన్ని 1008 సార్లు జపం చేస్తే యంత్రం సిద్ధి అవుతుంది. యంత్రం ఎక్కడ ఉంటే అక్కడ *ఇల్లు, భూమి, వాహనం, ఆభూషణాల మొదలగునవి లాభం కలుగుతుంది. ఈ యంత్రాన్ని వచ్చే దీపావళి వరకు బీరువాలో లేదా పర్స్ లో ఉంచుకోవాలి.

మంత్రం - **" ఓం శ్రీం క్లీం ఫ్రీం ఉత్తిష్ఠ శ్రీ కరీ స్వాహా "**

****

సాధన - 3.

దీపావళి 3 రోజులలో, నేలను ఆవు పేడతో అలికి, ఏదైనా ముగ్గు వేసి కూర్చుని, రాత్రి 11 గంటల నుండి 1 గంట వరకు ఈ క్రింద ఇచ్చిన యంత్రం ముందు 1008 సార్లు మంత్ర జపం చేస్తే సాధకుడికి ఆకస్మిక ధన లాభం కలుగుతుంది.

మంత్రం - **" ఓం వసుదాత్ర్యై స్వాహా "**

సాధన - 4.

ధనత్రయోదశి రోజున కుబేర యంత్రానికి సంక్షిప్త పూజ చేసి ఈ క్రింది మంత్రాన్ని 25,000 సార్లు జపం చేసే సాధకుడి ధన భాండారం ఎప్పుడూ ఖాళీ అవ్వదు. ఆ యంత్రాన్ని ధనాగారంలో, బీరువాలో లేదా మీ పాకెట్ / పర్స్ లో ఉంచుకోవాలి.

మంత్రం -

" శ్రీ ఓం హ్రీం శ్రీం క్లీం శ్రీం క్లీం విత్తేశ్వరాయ నమ: "

****

సాధన - 5.

దీపావళీ 5 రోజులలో ఈ క్రింది మంత్రాన్ని, ఈ క్రింద ఉన్న హైమావతి అనే ధన యక్షిణీ యంత్రం ముందు ఏ మాలతో అయినా 25,000 సార్లు జపం చేస్తే, ఒక సంవత్సరం లోపే పేదవాడు, దరిద్రుడు కూడా గొప్ప ధనవంతుడు అవుతాడు.

మంత్రం - **" ఓం హ్రీం శ్రీం హైమవతీ ఖరీ హ్రీం స్వాహా "**

గృహస్థులు ఇంట్లో పూజ అరతి పూర్తి చేసి, పూజ సామాగ్రి అంతా పట్టు వస్త్రంలో కట్టి బీరువాలో ఉంచాలి. లక్ష్మీ మాతను నిమజ్జనం చేయకూడదు.

శ్రద్ధ, విశ్వాసమే ఫలితానికి గీటురాయి.

॥ గురు కృపా హి కేవలం ॥

గురోపనిషత్తు

పూర్వ వదేయం వదతం సవేతమ్ సీమానరేశం గురువే పరేశం,
గురుర్వే ప్రణమ్యం సదైవం ప్రణమ్యం గురుర్వే గురుర్వే గురుర్వే
నమామి ।
అచిన్త్య రూపం భవమేక రూపం ప్రాణోచ్ఛ్వాసం పహితం సదైవ,
ఆత్మా స్వరూపం అపరేయ ధ్యేయం, గురుర్వే గురుర్వే గురుర్వే నమామి।
న జానామి పూర్వం న మంత్రం న తంత్రం న యోగం న క్షేమం
పురుషం వదేన్యం,
న జానామి విత్తం పహితం ప్రదేయం, గురుర్వే గురుర్వే గురుర్వే నమామి।
సానాథో న చిన్త్యం బ్రహ్మ స్వరూపం విష్ణో చ రుద్రమ్ సహితం సదైవ,
జ్ఞానే అమూర్తం వదతం చ రూపం, గురుర్వే గురుర్వే గురుర్వే నమామి ।
అహోభావ రూపం మహీశాంత రూపం శాంత స్వరూపం విష్ణో స్వరూపం,
చైతన్య రూపం పరమం మదేవం గురుర్వే గురుర్వే గురుర్వే నమామి ।
అహోరూపం నిత్యం భవోచ్చావ నిత్యం సహేత్యాత్ నిత్యం భవతం
సదేయం,
అపారో పరి పూర్ణ మేవత్వ నిత్యం గురుర్వే గురుర్వే గురుర్వే నమామి ।
సనేత్రో సదాపూర్ణ దైవం చ తుల్యం జ్ఞానం చ పూర్ణ సహితం వదామి,
పూర్ణ సదా పూర్ణ మదేవ రూపం గురుర్వే గురుర్వే గురుర్వే నమామి ।
అహోభావ నిత్యం మహోభావ నిత్యం ప్రాణ స్వరూపం చైతన్య రూపం,
బ్రహ్మ స్వరూపం బ్రహ్మండ రూపం గురుర్వే గురుర్వే గురుర్వే నమామి ।
అక్షోసతాంసూర్య సదైవ నిత్యం ప్రాణోచ్ఛ్వాసం ప్రదతం ప్రదైవ,
సచిన్త్య రూపం సవితం సదేయం గురుర్వే గురుర్వే గురుర్వే నమామి ।
కామో చ ఇన్ద్ర సూర్య సదైవ రూపం ఇంద్రో వతాం యక్ష కుబేర పూర్వం,
జ్ఞానోచ్ఛ్వాసం బ్రహ్మ స్వరూపం గురుర్వే గురుర్వే గురుర్వే నమామి ।
ఆత్మస్త్వమేవం ప్రాణస్త్వమేవం చైతన్య రూపం ఆత్మ త్వమేవం,
దేహ త్వమేవం సర్వస్వ రూపం గురుర్వే గురుర్వే గురుర్వే నమామి ।
మహోశాంత రూపం అహోభాన్త రూపం సదీర్ఘో వతాన్సా వహితం
వదేన్యం,
చిన్త్యం అచిన్త్యం అవితం అహేవమ్ గురుర్వే గురుర్వే గురుర్వే నమామి।
ప్రణమ్యం ప్రణమ్యం ప్రణమ్యం సదైవ నమామి నమామి నమామి వ
నిత్యం,
ఆజాన రూపం భవతం స్వరూపం గురుర్వే గురుర్వే గురుర్వే నమామి॥11

శ్రీ సూక్తం

హిరణ్యవర్ణాం హరిణీం సువర్ణరజతస్రజామ్ ।
చంద్రాం హిరణ్మయీం లక్ష్మీం జాతవేదో మ ఆవహ ॥1॥
తాం మ ఆవహ జాతవేదో లక్ష్మీమనపగామినీమ్ ।
యస్యాం హిరణ్యం విందేయం గామశ్వం పురుషానహమ్ ॥2॥
అశ్వపూర్వాం రథమధ్యాం హస్తినాదప్రబోధినీమ్ ।
శ్రియం దేవీముపహ్వయే శ్రీర్మా దేవీర్జుషతామ్ ॥3॥
కాం సోస్మితాం హిరణ్యప్రాకారామార్ద్రాం
జ్వలంతీం తృప్తాం తర్పయంతీమ్ ।
పద్మే స్థితాం పద్మవర్ణాం తామిహోపహ్వయే శ్రియమ్ ॥4॥
చంద్రాం ప్రభాసాం యశసా జ్వలంతీం
శ్రియం లోకే దేవజుష్టాముదారామ్ ।
తాం పద్మినీమీం శరణమహం ప్రపద్యే
అలక్ష్మీర్మే నశ్యతాం త్వాం వృణే ॥5॥
ఆదిత్యవర్ణే తపసోఽధిజాతో వనస్పతిస్తవ వృక్షోఽథ బిల్వ: ।
తస్య ఫలాని తపసా నుదంతు
మాయాంతరాయాశ్చ బాహ్యా అలక్ష్మీ: ॥6॥
ఉపైతు మాం దేవసఖ: కీర్తిశ్చ మణినా సహ ।
ప్రాదుర్భూతోఽస్మి రాష్ట్రేఽస్మిన్ కీర్తిమృద్ధిం దదాతు మే ॥7॥
క్షుత్పిపాసామలాం జ్యేష్ఠామలక్ష్మీం నాశయామ్యహమ్ ।
అభూతిమసమృద్ధిం చ సర్వాం నిర్ణుద మే గృహాత్ ॥8॥
గంధద్వారాం దురాధర్షాం నిత్యపుష్టాం కరీషిణీమ్ ।
ఈశ్వరీం సర్వభూతానాం తామిహోపహ్వయే శ్రియమ్ ॥9॥
మనస: కామమాకూతిం వాచ: సత్యమశీమహి ।
పశూనాం రూపమన్నస్య మయి శ్రీ: శ్రయతాం యశ: ॥10॥
కర్దమేన ప్రజా భూతా మయి సంభవ కర్దమ ।
శ్రియం వాసయ మే కులే మాతరం పద్మమాలినీమ్ ॥11॥
ఆప: సృజంతు స్నిగ్ధాని చిక్లీత వస మే గృహే ।
ని చ దేవీం మాతరం శ్రియం వాసయ మే కులే ॥12॥
ఆర్ద్రాం పుష్కరిణీం పుష్టిం పింగళాం పద్మమాలినీమ్ ।
చంద్రాం హిరణ్మయీం లక్ష్మీం జాతవేదో మ ఆవహ ॥13॥

ఆర్ద్రాం య: కరిణీం యష్టిం సువర్ణాం హేమమాలినీమ్ ।
సూర్యాం హిరణ్మయీం లక్ష్మీం జాతవేదో మ ఆవహ ॥14॥
తాం మ ఆవహ జాతవేదో లక్ష్మీమనపగామినీమ్ ।
యస్యాం హిరణ్యం ప్రభూతం గావో దాస్యోఽశ్వాన్
విందేయం పురుషానహమ్ ॥15॥
య: శుచి: ప్రయతో భూత్వా జుహుయాదాజ్యమన్వహమ్ ।
శ్రియ: పంచదశర్చం చ శ్రీకామ: సతతం జపేత్ ॥16॥

****

శ్రీ పద్మావతి స్తోత్రం

శ్రీమద్ గీర్వాణ చక్రస్ఫుట ముకుట తటి దివ్య మాణిక్యమాలా ।
జ్యోతిర్జ్వాలా కరాలా స్ఫురిత ముకురికా దష్ట పాదార విందే ॥
వ్యాఘ్రోరుల్కా సహస్ర స్ఫురజ్జ్వలన శిఖాలోలపాశాం కుశాఢ్యే ।
ఆం క్రోం హ్రీం మంత్రరూపే క్షపిత కలి మలే రక్ష మాం దేవి పద్మే
॥1॥
భిత్వా పాతాల మూలం చల చలిత చలీతే వ్యాల లీలా కరాలే ।
విద్యుత్చండ ప్రచండ ప్రహరణ సహితై: సద్భుజై: స్తర్జయంతీ ॥
దైత్యేంద్ర క్రూర దంష్ట్రా కిట కిట ఘటితే స్పష్ట భీమాట్టహాసే ।
మాయా జీమూతమాలా కుహరిత గగనే రక్ష మాం దేవి పద్మే ॥2॥
కూజత్కా దండ కాండో డమర విధురిత క్రూర ఘోరాపసర్గా ।
దివ్యం వజ్రాతపత్రం ప్రగుణమణి రణత్కింకిణీ కారమ్యం ॥
భాస్వద్వేడూర్య దండ మదన విజయినో విభ్రతీ పార్శ్వభర్తు ।
సాదేవో పద్మహస్తా విఘటయుత మహాడామరం మామకోణం ॥3॥
భృంగీ కాళీ కరాళీ పరిజన సహితే చణ్డి చాముణ్డి నిత్యే ।
క్షాం క్షీం క్షూం క్ష: క్షణార్ధే క్షతరిపు జిహ్వే హ్రీం మహామంత్ర రూపే॥
భ్రాం భ్రీం భ్రూం భ్ర: భృంగ సంగ భృకుటి పుటతటే త్రాసి
తోచ్చామ దైత్యే ।
ఝూం ఝీం ఝుం ఝు: ప్రచండే స్తుతి శతముఖరే రక్ష మాం దేవి
పద్మే ॥4॥
చంచత్కాంచీ కలాపే స్తనతట విలుఠత్తార హారావళీ కే ।
ప్రోపుల్ల- త్కారిజాత ద్రుమ కుసుమ మహామంజరీ పూజ్యపాదే ॥
ద్రాం ద్రీం క్లీం బ్లూం వ్రీం సమేతే భువనవశకరీ క్షోభిణీ ద్రావిణీ త్వం।

ఆం ఐం ఔం పద్మహస్తే కురు కురు ఘటనే రక్ష మాం దేవి పద్మే
॥5॥
లీలా వ్యాలోల నీలోత్పల దలనయనే ప్రజ్వల ద్వాడవాగ్ని: ।
ఉద్యజ్జ్వాలా స్ఫులింగ స్ఫుర దరుణ కరుదగ్ర వజ్రాంగ హస్తే ॥
హ్రాం హ్రీం హ్రుం హ్రౌ: హ్ర: హరతి హర హర హూంకార భీమైక
నాదే।
పద్మే పద్మాసనస్థే వ్యయ నయ దురితం రక్ష మాం దేవి పద్మే ॥6॥
కోపం వం జం సం హం స: కువలయ కలితోద్దామ లీలా ప్రబంధే ।
ఝూం ఝీం ఝుం ఝు: పవిత్రే శశికర ధవలే ప్రక్షరక్షీర గౌరే ॥
వ్యాల వ్యాబద్ధ జూటే ప్రబల బల మహాకాల కూటం హరంతి ।
హా హా హూంకార నాదే కృతకర కమలే రక్ష మాం దేవి పద్మే ॥7॥
ప్రతర్వాలా కరస్మి చురితఘన మహా సాంద్ర సింధూర ధూళీ ।
సంధ్యా రాగా రుణాంగీ త్రిదశ వర వధూ వంద్య పాదార విందే ॥
చంచ్చండ సిధారా ప్రహతరిపు కూలే కుండలో ఘృష్ట గణ్డే ।
క్షాం క్షీం క్ష్రం క్ష: స్మరంతి మదగజ గమనే రక్ష మాం దేవి పద్మే
॥8॥
విస్తీర్ణే పద్మపీఠే కమలదల నివాసోచితే కామ గుప్తే ।
లాం తాం గ్రీం శ్రీం సమేతే ప్రహసిత వదనే దివ్య హస్తే ప్రశస్తే ॥
రక్తే రక్తోత్పలాంగ ప్రతివహసి సదా వాగ్భవం కామ బీజం ॥
హంసారూఢే త్రినేత్రే భగవతి వరదే రక్ష మాం దేవి పద్మే ॥9॥
షట్కోణే చక్రమధ్యే ప్రణవ వరయుతే వాగ్భవే కామ రాజే ।
హంసారూఢే సవిన్దౌ వికసిత కమలే కర్ణికాగ్రే నిధాయ ॥
నిత్యే క్లిన్నే మదార్ద్రే ద్రవయసి సతతం సాం కుసే పాశహస్తే ।
ధ్యానాత్ సంక్షోభయంతి త్రిభువన వశకృద్ రక్ష మాం దేవి పద్మే
॥10॥
ఆం క్రోం హ్రీం పంచవర్ణే లిఖిత ప్రవర షట్చక్రే మధ్యే హస్ క్లీం ।
క్రోం క్రోం పత్రాం తరాలే స్వరపరి కలితే వాయునా వేష్టితాంగీ ॥
హ్రీం వేష్ట్యాం రక్త పుష్పైర్ఞపిత దల మహాక్షోభిణీ ద్రావిణీ త్వం ।
త్రైలోక్యం చాలయతి సపది జనహితే రక్ష మాం దేవి పద్మే ॥11॥
బ్రహ్మాణీ కాలరాత్రీ భగవతి వరదే చణ్డి చాముణ్డి నిత్యే ।
మాత: గాంధారీ గౌరీ ధృతి మతి విజయే కీర్తి హ్రీం స్తుత్య పద్మే ॥ 14

సంగ్రామే శత్రు మధ్యే జ్వలద నల జలే వేష్టి తేనై: సురా ్తై: ।
క్షాం క్షోం క్షుం క్ష: క్షరగార్దే క్షతరిపు నిబహే రక్ష మాం దేవి పదే్మ ॥12॥
ఖడ్గే కోదండ కాండే ముసల హలహరే బాణ నారాచ చక్రే ।
శక్త్యా సల్య త్రిశూలే వర ఫరగా ససరే ముద్గరైర్ముష్టి దణ్డే ॥
పాశే పాషారాగ వృక్షే వర గిర సహితే రిష్ట శ ్తైర్మాలై్యై: ।
దుష్టానాం ధారయంతి వరభుజ లలితే రక్ష మాం దేవి పదే్మ ॥13॥
యస్యా దేవే నరేంద్రామర పరిగణై: కిన్నరే దానవేంద్రై: ।
సిద్ధైర్నాగేంద్ర యక్షర్వర ముకుటతతై: ధృష్ట పాదార విందే: ।
సౌమే్య సౌభాగ్య లక్ష్మీ దలిత కలిమలే పద్మ కల్యాణమాలే ।
అంబే కాలే సమాధి ప్రకట్యా పరమం రక్ష మాం దేవి పదే్మ ॥14॥
యూపే-శ్చందన తందులే శుభ మహా గంధేశ్చ మంత్రాలికే ।
నానావర్ణ ఫలై: విచిత్ర సరసై: దివ్యం మనోహారిభి: ॥
దీపే నైవేద్య వ ్తైరంతు భవనుకరే భక్తియుక్తం పదత్వాం రాజ్యం
హేత్వాం గ్రహణ భగవతి వరదే రక్ష మాం దేవి పదే్మ ॥15॥
మాతః పద్మినీ పద్మరాగ రుచిరే పద్మ ప్రసూనాననే ।
పదే్మ పద్మ వనస్థితే పరిల సత్యపద్మాక్షి పద్మాలయే ॥
పద్మామోదినీ పద్మరాగ రుచిరే పద్మ ప్రసూనార్చితే ।
పద్మోల్లాసిని పద్మనాభి నిలయే పద్మాలయం పాహి మాం ॥16॥
దివ్య స్తోత్రం పవిత్రం పటుతర పఠితం భక్తిపూర్వం త్రిసంధ్యం ।
లక్ష్మీ సౌభాగ్య రూపం దలిత కలిమలం మంగళం మంగళానాం ॥
పూజ్యా కల్యాణమాలాం జనయతి సతతం పార్శ్వనాథ ప్రసాదాత్ ।
దేవి పద్మావతీ న: హసిత వదన యస్తుతా దాసవేంద్రై: ॥17॥
యా దేవి త్రిపురా పురత్రయగతా శీఘ్రాసి శోధప్రదా ।
యా దేవి సమయ సమస్త భువనే సంగీతయతే కామదా ॥
తారామాన విమర్దినీ భగవతి దేవి చ పద్మావతీ ।
సాస్తా స్వాగతస్థా మేవ నియతాం మాతేతి తుభ్యం నమ: ॥18॥
ఇతి శ్రీ పద్మావతీ స్తోత్రం సమాప్త: ॥

ధనదా స్తోత్రం

॥ శ్రీ శివ ఉవాచ ॥

అథాతః సంప్రవక్ష్యామి ధనదాస్తోత్రముత్తమమ్ ।
యథోక్తం సర్వతంత్రేషు ఇదానీం తత్ ప్రకాశితమ్ ॥
నమః సర్వస్వరూపేణ నమ: కల్యాణదాయికే ।
మహాసంపత్ప్రదే దేవి ధనదాయై నమోఽస్తుతే ॥
మహాభోగప్రదే దేవి మహాకామప్రపూరితే ।
సుఖమోక్షప్రదే దేవి ధనదాయై నమోఽస్తుతే ॥
బ్రహ్మరూపే సదానందే సదానందస్వరూపిణి ।
ద్రుతసిద్ధిప్రదే దేవి ధనదాయై నమోఽస్తుతే ॥
ఉద్యత్సూర్యప్రకాశాభే ఉద్యదాదిత్యమండలే ।
శివతత్త్వప్రదే దేవి ధనదాయై నమోఽస్తుతే ॥
విష్ణురూపే విశ్వమాతే విశ్వపాలనకారిణి ।
మహాసత్త్వగుణాక్రాంతే ధనదాయై నమోఽస్తుతే ॥
శివరూపే శివానందే కారణానంద విగ్రహే ।
విశ్వసంహారరూపే చ ధనదాయై నమోఽస్తుతే ॥
పంచతత్త్వస్వరూపే చ పంచాచార సదారతే ।
సాధకాభీష్టదే దేవి ధనదాయై నమోఽస్తుతే ॥
ఇదం స్తోత్రం మయా ప్రోక్తం సాధకాభీష్టదాయకమ్ ।
య: పఠేత్ పాఠయేద్వాపి స లభేత్ సకల ఫలమ్ ॥
త్రిసంధ్యం య: పఠేన్నిత్యం స్తోత్రమేతత్ సమాహిత: ।
స సిద్ధిం లభతే శీఘ్రం నాత్ర కార్యా విచారణా ॥
ఇదం రహస్యం పరమం స్తోత్రం పరమదుర్లభమ్ ।
గోపనీయం ప్రయత్నేన స్వయోనిరివ పార్వతి ॥
అప్రకాశ్యమిదం దేవి గోపనీయం పరాత్పరమ్ ।
ప్రపఠేన్నాత్ర సందేహో ధనవాన్ జాయతేఽచిరాత్ ॥

॥ ఇతి ధనదాస్తోత్రమ్ సంపూర్ణమ్ ॥

భవదీయుడు

శ్రీ నిఖిల్ చేతనా కేంద్రం, పులిమామిడి, హైదరాబాద్ (తెలంగాణ)

Mb - 9391029811, 9849069834.